# సప్తవర్ణాల ఆశ


సుగంధ శ్రీనివాస్




**"ఈ ప్రపంచంలో అతి చౌకగా లభించే అత్యంత విలువైనదిచిరునవ్వొక్కటే!" ఇద్దరం కలిసి దిగిన ఫోటో కింద తన స్వహస్తాలతో రాసిన అక్షరాలవి.**

"నాకు జీవితమంటే చాలా ఇష్టం. జీవించడమంటే ఇంకా ఇష్టం. అలాగని ఎలాగోలా బ్రతికేయడం కాదు. జీవితమంటే మరణించాక కూడా అని నా ఉద్దేశ్యం. సృష్టికర్త మనద్వారా ఈ ప్రపంచానికి ఏదో అందించాలనే భూమ్మీదకు పంపుతాడు. మధ్యలో మనల్ని కొన్ని ఇబ్బందులకు గురిచేసి పరీక్షిస్తూ ఉంటాడు. ఆయన ఊహించినట్లు మనమెప్పుడూ ప్రవర్తించకూడదు. మనమసలు ఆ కష్టాలను పట్టించుకోకూడదు. మన ప్రవర్తన తనకి ఔరా! అని ఆశ్చర్యపోయేలా ఉండాలి" తన మొదటి క్లాసుకు ముందు మాతో చెప్పిన మాటలవి.

రావుబహద్దూర్ ఆదెళ్ళ రంగనాయకులు నాయుడు
ఆదెళ్ళ శ్రీరామమూర్తి నాయుడు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్
మరియు ప్రియదత్త వారపత్రిక నిర్వహించిన
కథల పోటీలో ద్వితీయ బహుమతి రూ. ***1,116/-*** లు
పొందిన కథ



ఈ కాలంలో కూడా తన అభిప్రాయానికి విలువ నిచ్చేవాళ్ళున్నారని తన నమ్మకం. ఆయన మాట తీరును ఎవరైనా విమర్శిస్తే నవ్వుకుంటారు. పట్టించుకోరు. కేవలం తను చేస్తున్న పనుల ద్వారా ఇతరులను ప్రభావితం చేయడమే ఆయనకి తెలుసు.

కొన్నాళ్ళకి నా ప్రవర్తనద్వారా పరిచయమయ్యాను.

"...భౌతికమైన కష్టాలకు బెదిరి జీవితం నుండి పారిపోవాలనుకోవడం మరణం కంటే నీచమైనది" అంటూ నా పేదరికం అడ్డుపెట్టుకుని దిగులుగా గడిపే ఆ రోజుల్లో నా గురించి చెప్పిన చెంపపెట్టులాంటి మాటలవి.

ఆయన మా గురువుగారు. గైడ్, ఫిలాసఫర్, కౌన్సిలర్, ఇంకా చెప్పాలంటే మనసెరిగిన మంచి నేస్తం.

సార్‌ను చూస్తే నాకు మనిషిగా పుట్టినందుకు చాలా గర్వంగా ఉంటుంది. ఇది మానవజన్మ దేవునికి సమానంగా ప్రవర్తించ గలిగే జన్మ కేవలం ఇదొక్కటే. ఈ జన్మలో మాత్రమే పూజించే స్థానాన్ని సంపాదించగలం. ఇదీ ఆయన ఫిలాసఫీ.

నా జీవితమ్మీద తన ప్రభావం మాటల్లో వర్ణించలేనిది. ఆ ఉన్నతమైన వ్యక్తిత్వం నాలో ఎన్ని సంచలనాలు సృష్టించిందో. ఎన్ని ఒంటరి రాత్రులు నాకా మాటలు తోడయ్యాయో. నిరాశను శ్వాసగా భావించే ఆ రోజుల్లో జీవితంపై జీవన విధానంపై ఒక అవగాహన కలిగించిన సార్ మాటలు నా చెవుల్లో ఎప్పుడూ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయ్.

ఇప్పుడీ స్థాయిలో ఉన్నానంటే అది ఆయన రగిలించిన జ్వాల ఫలితమే. అందుకే మా సారంటే ఎనలేని అభిమానం, గౌరవం.

అలాంటి సార్ ఏకైక కుమార్తె ఆశ. పుట్టిన రోజు రేపు.

హరిత, నేను వెళుతున్నాం. మా ప్రేమ వివాహాన్ని జరిపించింది సారే కాబట్టి నాలాగే అభిమానిస్తుంది సార్‌ను తను కూడా!

❋ ❋ ❋

ఇంటికి వేసున్న తాళం మమ్మల్ని వెక్కిరించింది. వేరేవాళ్ళింటికొచ్చామా అన్నట్లు హరిత వైపు చూశా.

విషయమేంటో కనుక్కోవడానికి పక్కింటికి తీసుకెళ్ళింది తనతో.

అక్కడే శిలలయ్యాము ఇద్దరం. ఆ వార్త వింటుండగానే ఊపిరి కూడా మరిచి వింటున్నాం.

చావు బ్రతుకుల మధ్య లోలకమై తిరుగుతోందట ఆశ. నమ్మలేనట్లు, కూడదన్నట్లు ఇద్దరి చూపులు పక్కింటావిడ చెప్పిన నిజాన్ని అబద్ధమెలా చేస్తాయ్?

హాస్పిటల్‌లో అడుగుపెట్టగానే హరితకు కళ్ళలో పరుచుకుంటున్నాయి నీటి పొరలు. "... సార్‌కి కన్నీళ్ళంటే ఇష్టముండవు. ఏడవడమంటే ఓటమినంగీకరించినట్లేనని చెబుతుండేవారు" అన్నాను.

ఆ గదిలోకి ఎవర్నీ అలౌ చేయకూడదన్నట్లు ఐ.సి.యు అనున్న పెద్ద ఎర్రని ఇంగ్లీషు అక్షరాలు. అక్కడే నిలబడి తదేకంగా తన కూతురును గాజు తెరల నుండి చూసుకుంటున్నారు సార్.


ఉప్పెనను గుండెలనే ఒడిసిపట్టి మెల్లగా వెళ్ళి భుజం తట్టాను.

"ఎప్పుడొచ్చారు. వస్తారని తెలిసే ఫోన్ చేయలేదు" అంటూ చిరునవ్వు పులుముకున్నారు. గుండె పగిలే దుఃఖంతో కూడా అంత నిబ్బరమా?

"ఎలా జరిగింది సార్?" ఆపుకోలేక అడిగా.

## అందుకు కారణం ఆమే!

మలయాళ చిత్రాల సెక్స్‌బాంబ్ షర్మిల ఆత్మహత్యా యత్నం చేసుకున్నట్లు ఇటీవల వార్తలు వెలువడ్డాయి. ఈ విషయం గురించి



ఆమెను అడిగితే మాత్రం "నేను ఆత్మహత్య చేసుకోవడమేంటి? కావాలనే ఓ లావాటి సెక్స్ సినిమాల హీరోయిన్ పుకార్లు రేపిందంటూ" పరోక్షంగా షకీలాని తిట్టిపోసింది. 'ఇంతకీ అలా పుకార్లు రేపాల్సిన పని ఆ హీరోయిన్‌కి ఎందుకంటే మాత్రం షర్మిల సమాధానం చెప్పలేదు. ఇదేం గొడవో?

"సహజంగా" అన్నారు అదే నవ్వుతో.

వచ్చే కన్నీళ్ళనాపుకోడానికి హరిత చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలించడం లేదన్నట్లు కంటి రెప్పలకంటుకున్న కన్నీళ్ళు. అదుర్దాగా తుడుచుకుంది సార్ చూసేసరికి.

"డాక్టరుగారు ఇందాకే వచ్చి వెళ్ళారు. మరో ఐదారు గంటలు మాత్రమేనట" ఆశ వైపు చూస్తూ చెప్పుకుపోతున్నారు.

"... కళ్ళను ఐ బ్యాంక్ వాళ్ళకి డొనేట్ చేసింది. వాళ్ళకిప్పుడే ఫోన్ చేశాను. మెదడు పని చేయడం మానేసి నాలుగు గంటలకు పైగా అవుతోంది. తలకి బలమైన దెబ్బలు తగిలాయి. కేవలం సబ్ కాన్షియస్ మైండ్ మాత్రం కాస్త సహకరిస్తోంది. ఏ క్షణంలోనైనా బ్లెడ్ సర్క్యులేషన్ ఆగొచ్చు. దాంతో..." ఇంక మాట్లాడడానికి మాటలు లేనట్లు ఆగిపోయారు.

ముఖంలోకి చూడడానికి నా కళ్ళు సహకరించక నేలవైపు చూస్తూ వింటున్నాను. గొంతుకు, మెదడుకు వంతెన కూలిపోయినట్లుగా నా పరిస్థితి.

"... నేనో నిర్ణయానికి వచ్చాను" అంటూ నా భుజంపై చెయ్యి వేశారు.

"... ఆశ ఎలాగూ చనిపోయేదే. చివరి చూపు లేకుండా, చివరి పలుకు రాకుండా! అలాంటప్పుడు వృథాగా మిగిలిపోయే తన శరీర భోగాలు..." సడెన్‌గా నా చూపు సార్ ముఖంపై నిలవడంతో ఆగిపోయారు.

"...అదికాదు చనిపోయేదాకా ఆగితే పని చేయవుకదా! అందుకని..." ఇంకేదో చెప్పబోయారు.

"...అందుకని?" సూటిగా చూస్తూ ఉద్వేగంగా అడిగా.

హరితకు ఇదంతా అర్థం కానట్లు మమ్మల్ని ద్దరినీ చూస్తోంది.

"నీకు తెలియదు. జీవితం భావకత్వం కాదు. అలాంటిదనిపించినా కూడా జీవితపు కఠిన వాస్తవాల ముందు నిలబడలేదు. చూస్తూ చూస్తూ మరిన్ని జీవితాలకు వెలుగునిచ్చే దీపాన్ని ఆరేదాకా చూడమంటావా?"

"అలాగని మీకెవ్వరూ నోబుల్ ప్రైజ్ ఇవ్వరు. ఎందుకింత త్యాగం చేస్తారు. ఆఖరికి కన్న కూతురిని కూడా ఇలా..." నా గొంతు పూడుకుపోయి తర్వాత మాటలు మింగేసింది.

ఒక్క నిమిషం ఎవరూ మాట్లాడలేదు.

"బాగా ఆలోచించు. ఇంకాసేపటిలో చనిపోబోతోంది. అది కన్‌ఫాం. అలాంటప్పుడు కాస్త ముందుగానే ఈ పనిచేస్తే ఏ అభాగ్యులకైనా ప్రాణదానం చేయొచ్చు. ఇప్పుడు మన లోకంలోనే ఉందనుకుంటున్నావా ఆశ! తనకేం తెలీదం లేదు. సెన్స్ మొత్తం స్టకప్ అయింది. మనం అన్నీ ఒదిలేసేవే చివరికి. కానీ ఆ ఒదిలే వాటిలో ఎన్ని ఎక్కువ మంచి జ్ఞాపకాలుంటే అంత బాగా జీవించినట్లు. అలాంటి జ్ఞాపకా

లను నా కూతురు విడిచి వెళ్ళకూడదా?" ఆగారు.

"... నా కూతురే! నా కంటి పాపనే! నా ప్రాణమే! నా ఆశనే!! అయితే మాత్రం చనిపోతోం" వచ్చే కన్నీళ్ళకేం చెప్పారో అని గుండెలోనే ఇంకిపోయినట్లు గొంతు వణుకు తోంది.

హరితకిపుడు అర్థమైంది. కిటికీ పట్టుకుని అదురుతున్న గుండెలతో బయటికి చూస్తోంది.

మగాడినన్న అహం ఎక్కడ దాక్కుందోగానీ నాక్కూడా కన్నీళ్ళు వస్తానంటున్నాయ్. మనసు కెంత చెబితే మాత్రం ఒక్కోసారి మన మాట వినదు కదా!

"వద్దు! దేవుడు నవ్వుతాడు" అని నా భుజాన్ని నొక్కుతూ దాక్టరు గది వైపు నడిచారు.

❋ ❋ ❋

ఆపరేషన్ థియేటర్ వైపు తీసుకుపోతున్న ప్పుడు స్ట్రెచర్‌నాపారు సార్.

ఆశ కుడి చేతిని తన చేతిలోకి తీసుకుని సుతారంగా తడిమి చూస్తూ ఆప్యాయంగా నొక్కారు. నుదురుపై అతుక్కున్న ముంగురులు పక్కకు జరిపి ముద్దుపెట్టుకున్నారు. కాళ్ళ వైపు వచ్చి కాళ్ళ పట్టీలను ఒక్కసారి ఘల్‌ఘల్ మనిపించి తీసుకుపోవచ్చన్నట్లు తలూపారు.

ఏం జరగబోతోందో మాకందరికీ తెలుసు. ఆపినా అది ఆగదని తెలుసు. స్ట్రెచర్ ఆపరేషన్ థియేటర్ వైపు వెళ్ళింది. రెప్ప వేస్తే కన్నీరెక్కడ రాలుతుందోనన్నట్లు ఊపిరి తీసుకోవడం మరిచిపోయి చూస్తున్నాము.

ఎవరికి వారే ఓదార్చుకుంటున్నట్లు మా మధ్య ఎలాంటి మాటలూ లేవు. సరిగ్గా రెండు గంటల తర్వాత నిర్జీవంగా ఆశ తిరిగి వచ్చింది ఏయే అవయవాలు పనిచేస్తాయో అవన్నీ తీసుకుని పోస్టుమార్టం చేశాక.

అంత్యక్రియలయ్యాక ఇంటికొచ్చాం వెంటనే. సారే వెళ్ళమన్నారు.

"సెలవు అదీ లేకుండా ఉండడ మెందుకు? వెళ్ళి పనులు చక్కబెట్టుకుని రా" అంటూ.

మాతో సార్‌ని కూడా రమ్మంటే రానన్నారు. "నేనేం ఒంటిరిని కాదు. వారి జ్ఞాపకాలెప్పుడూ మాట్లాడుతూనే ఉంటాయ్" అంటూ ఫోటోల వైపు చేతిని చూపించారు.

## మెదడుకు మేత - 24

**మీ** జి.కె. పవర్ ఎంత ఉందో పరీక్షించి చూసుకోండి. ఈ క్రింద ఇచ్చిన ఐదు ప్రశ్నలకు సమాధానాలు క్రింది కూపన్‌లో వ్రాసి *'మెదడుకు మేత', ఎడిటర్, ప్రియదత్త, ఆంధ్ర ప్రభ ప్రైవేట్ లిమిటెడ్, 103/1, లజ్ చర్చిరోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004* చిరునామాకు ఈ పత్రిక విడుదలైన 10 రోజుల్లోగా అందేలా పంపండి.

మా వద్ద గల కీ సొల్యూషన్స్‌తో సరిపడే ఆల్ కరెక్ట్‌గా రాసిన ఐదుగురు విజేతలకు ఒక్కొక్కరికి మూడు నెలల పాటు ప్రియదత్త వారపత్రికను పోస్టు ద్వారా ఉచితంగా పంపిస్తాము. విజేతలు ఐదుగురికన్నా ఎక్కువ మంది ఉంటే, లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుంది.

మీ సమాధానాలు క్రింద ఇచ్చిన కూపన్‌లో మాత్రమే పూర్తి చేసి, మీ చిరునామా వివరాలు నింపి, కవరులో పెట్టి మాకు పంపించాలి.

**1. 71 పాటలతో నిర్మింపబడిన చిత్రం పేరేమిటి?**
**2. హోమర్ చెప్పిన దానిని బట్టి ట్రాయ్‌ని కనుగొన్నదెవరు?**
**3. 'మార్లిన్ మన్రో' (హాలీవుడ్ తార) పూర్తి పేరేమిటి?**
**4. స్పెయిన్ జాతీయ నృత్యం ఏమిటి?**
**5. ఉదయతార - సంధ్యతారగా పిలవబడే గ్రహం ఏది?**

*7-07-04* సంచిక మెదడుకు మేత-*21* సమాధానాలు. 1. బ్రిటన్ 2. పదిలక్షలు 3. శ్రీలంక 4. 20.8.1826 5. బాబ్

ఆల్ కరెక్టుగా సమాధానాలు రాసినవారు సి. సులోచన, కోయంబత్తూర్. వీరికి ప్రియదత్త 3 నెలల పాటు పంపబడును.

**- ఎడిటర్**

### మెదడుకు మేత - 24 కూపన్

**సమాధానాలు**

1. ........................................
2. ........................................
3. ........................................
4. ........................................
5. ........................................

పేరు : ........................................

చిరునామా : ........................................

........................................

........................................ పిన్‌కోడ్ : ....................

ఒకటి ఆశది, రెండోది రాగిణి మేడంది.

సాయంత్రమవుతుండగా ఇల్లును చేరుకు న్నాం. బయట అకాశం చీకటిగా మబ్బులు పట్టి మా మనసుల్లాగే ఉంది.

మా ప్రేమను పెళ్ళిగా మార్చడానికి సార్ చాలా అవమానాలు పాలయ్యారు. ఈ సమాజంతో ఘర్షణ పడ్డారు. అందుకే సారంటే హరితకు చాలా ఇష్టం.

నా ఒడిలో తలపెట్టి ఇంకా ఏడుస్తూనే ఉంది. ఓదార్చడానికి అర్హత లేనట్లు నేనూ మౌనాన్నై కళ్ళు మూసుకున్నాను. గత జ్ఞాపకాలు వెల్లువై కమ్మేస్తుంటే -

❋ ❋ ❋

(మిగతా 62వ పేజీలో)

సార్ జీవితం నాకిప్పటికీ అంతుపట్టనిదే. అదో పోరాటం. చిన్నప్పుడే అమ్మను పోగొట్టుకుని సవతి తల్లి బాధలూ, కన్నతండ్రి నిర్లక్ష్యమూ భరించలేక ఇంటి నుండి పారి పోయి వచ్చి కేవలం మంచినీళ్ళు త్రాగుతూ వరుసగా వారం రోజులు గడిపిన దీన ధీరుడు. చిన్నా చితక పనులు చేసి పొట్ట నింపుకోవడం మొదలుపెట్టిన నెల రోజులకు ఒక బార్‌లో పని దొరికింది. సాయంత్రమైతే లోకపు మరో పార్శ్వం చూస్తూ వారి మాటలు, తిట్లు భరిస్తూ వారు విసిరే చిల్లరను కష్టార్జితంగా తీసు కుంటూ కొన్నేళ్ళు బ్రతికారు. బ్రతుకంటే అది కాదని ఎలా తెలుసుకున్నారో మరి! రాత్రిళ్ళు చదివారు. కృషి దాగదు కదా! ఫలితం ప్రయత్నానికి సమాంతరంగా వచ్చింది. అంతే! లెక్చరర్‌గా మారారు.

ఎలా సాధ్యమైందని ఎవరైనా అడిగితే "జీవితంపై కసితో బ్రతకడం నేర్చుకుంటే ఏ కష్టమైనా, సమస్యైనా దూరం కావాలిసిందే!" అని నవ్వుతారు.

"...కానీ మరణం గూర్చి భయపడ కూడదు. సుఖం కోసం ఆశించకూడదు."

దేవుడు తన స్వార్థం కోసం మనల్ని సృష్టిస్తున్నాడని, మనల్ని చంపుకున్నా, బ్రతి కించుకున్నా అదంతా తనిష్టమేనని అలాంట ప్పుడు ఆపలేని, ఆప వీలుకాని నిరంతరం జరిగే పనులన్నీ తన అభీష్టమని తనదైన తత్త్వం బోధించేవారు.

"బ్రతికితే ఒక హోదాలో బ్రతకాలి. మన జీవితం ఒక దీపమై వెలగలేని, వెలుగు లేని జీవితాల్లో కాంతి నింపేదై ఉండాలన్న ఒక మహద్దేశ్యంతో బ్రతకాలని" దిశానిర్దేశం చేస్తారు.

మాటలే కాదు చేతలూ ఆదర్శమే. కులాం తర వివాహం అదీ అనాథ శరణాలయం నుండి ఎంచుకున్న గుడ్డి అమ్మాయిని! ఆమే రాగిణి మేడం.

ఇలాగెందుకు చేశారని చాలామంది అడిగారు. దానికి నవ్వుతూ ఇలా అన్నానని చెబుతారు దేవుడు చేసే తప్పుల్లో ఆమెకు కళ్ళనీయకపోవడం ఒకటి. నాకు కన్నీళ్ళ నీయకపోవడం మరోటి" ఇక అడిగినవారు నోరు మూసేవారట.

# సప్తవర్ణాల ఆశ

*(59వ పేజీ తరువాయి)*

పరిచయమైన మొదటి సంవత్సరం పాప పుట్టిన రోజుకు రావాలంటూ పిలిచారు.

ఇంటికెళ్ళి ఆశ్చర్యపోయాం. ఇంట్లో కాదట హాస్పటల్‌లో అని తెలిసి,

"మన ఆనందం మనకి ఇంకాస్త ఆనం

## నాగార్జున సరసన నేతన్యాసింగ్!



**ఇం**గ్లీషులో తీయబోతున్న ఓ సిని మాలో నాగార్జున సరసన బాలీవుడ్ నటి నేతన్యాసింగ్ నటించబోతోందట. ఇప్పటికే 'ఫంటూష్'లోనూ, మోహన్‌బాబు హీరోగా 'శంకర్‌దాదా' సినిమాలోనూ చేస్తున్న ఈ పిల్ల ఏకంగా ఇంగ్లీష్ సినిమా అవకాశం రావ డంతో ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బవుతోంది. అంతేకాకుండా తెలుగులో మరికొన్ని సిని మాల్లో చేయబోతున్నట్లు కూడా చెప్పింది!

దాన్నిస్తుందేగానీ వేరొకరి దుఃఖాన్ని, బాధని దూరం చేస్తుందా? కనీసం ఒక్క నవ్వునైనా పూయిస్తుందా!

అందుకే గత ఏడు సంవత్సరాలుగా పేద రోగుల మధ్య నా 'ఆశ' పుట్టిన రోజును జరిపి వారందరికీ పళ్ళూ, మిఠాయిలూ పంచుతాను. ఒక్క రోజులో కాసేపైనా వారు బాధను మరచిపోతారు. మన మధ్య ఉండి, మనతో నవ్వుతారు. అంతకంటే కావాలసిందేముంది?" అన్నారు.

మా అందరి ముఖాలు తెల్లబోయాయి.

"పేదవారి ముఖంలో నవ్వులు నింపి చూడండి. అది క్షణం సేపైనా ఫరవాలేదు. దేవుడు ఎన్నో తప్పులు చేస్తాడు. అయినా ఆయన దేవుడు కాబట్టి పశ్చాత్తాప పడడు. మనమాతప్పుల్ని సాధ్యమైనంత వరకు సరిదిద్దాలి. మన జీవన రీతిని చూసి ఆయన చిన్నబోవాలి. ఎన్నిసార్లు వీడిని ఏడిపించాలని చూసినా నవ్వు మాత్రమే తెలిసినట్లు ఎలా ఉంటున్నాడని అసూయపడాలి. అదే జీవితాన్ని జీవించడమంటే" అని ఆగారు.

మాలో కొంతమందైతే ఈయనకి ఏమైం దన్నట్లు చూస్తున్నారు.

నాకు మాత్రం ఆ మాటలు రక్తంలోని ప్రతి కణానికి చేరినట్లు దేహం అదో ఉప్పెనైపోయి నట్లు పొంగిపోయింది. ఇది జరిగిన నెల రోజులకే విధి సార్‌ను పరిహసించింది.

రాగిణి మేడంకి 'లుకేమియా' అని తెలిసింది. సార్ చేసిన ఏ ప్రయత్నమూ పని చేయలేదు. ఈ లోకాన్ని ఒదిలేసి వెళ్ళి పోయింది. మరో కుదుపు.

అయినా దిగులుగా రోజులను వృథా చేయలేదు.

"ఈ ప్రపంచంలో తనకున్న బంధం తెగినప్పుడు నేనేం చేయగలను! నాతో బంధం బంధంగానే ఉంది, ఉంటుంది" అంటారు ఎవ రైనా ఓదార్చుతుంటే.

మరో పెళ్ళి జోలికి పోకుండా అపు రూపంగా పెంచుకున్న 'ఆశ' సార్ ఆశయాలకు అనుగుణంగా మెడిసిన్ చదువుతోంది.

తెల్లారితే తన పుట్టిన రోజని మరో నెల రోజుల్లో కోర్సు పూర్తి చేసుకోబోతున్న ఆశ వస్తూ వస్తూ దారిలో యాక్సిడెంటుకు బలై పోయింది.

ఆయనకున్న ఒక్కగానొక్క 'ఆశ' రాలి పోయింది.

నా ఆలోచనలు ఆగిపోయినట్లు తెల్లారి వెలుగులు లోకమంతా పరుచుకుంటున్నాయి. జరిగే ఏ సంఘటనలో తనకి పట్టింపు లేనట్లు.

❋ ❋ ❋

ఆశ చనిపోయాక కాలం తన ఖాతాలో మరో సంవత్సరాన్ని కలిపేసుకుంది.

హరితకు అమ్మాయి జన్మించిందని

తెలియగానే హాస్పటల్‌కి వచ్చారు సార్ ఆనందంగా.

వస్తూనే "తాతయ్యను చేశావుగా నన్ను" అంటూ కౌగిలించుకున్నారు.

"ఏ పేరు పెడతావమ్మా నీ కూతురికి" హరిత దగ్గరికి వెళ్ళి మురిపెంగా అడుగుతూ నవ్వేవాడల్లా నేనేదో చెప్పబోతున్నట్లు కనబడే సరికి నా వైపు తిరిగారు.

"మీతో ఉండటం ఇష్టం లేక కాదు. మీరు పరాయివారనీ కాదు. నాకు స్వేచ్ఛగా బ్రతకడ మంటే ఇష్టం. నాదోరకమైన మనస్తత్వం. దాంతో మీకేమైనా ఇబ్బందులు కలుగుతా యని.. అయినా ఎవరి జీవితాలు వారు మోస్తేనే అందం ఆనందం. అప్పటికీ చూడాల నుకుంటున్నప్పుడల్లా వస్తూనే ఉన్నారుగా! ఇక మళ్ళీ ఇదంతా ఎందుకు?" అన్నారు నెమ్మదిగా నేను అడిగిన విషయానికి.

నిరాశగా సార్ వైపు చూశాం ఇద్దరం.

❋ ❋ ❋

మాట్లాడేది నేనేనా అన్నట్లు చూస్తున్నారు సార్.

"నిజంగానే చెబుతున్నా. మన జీవితం కేవలం మనకే ఆనందాన్నిస్తే అందులో ప్రత్యే కతేముంది. అపరిచితులు, అభాగ్యులు, అమా యకులు వీరందరూ సంతోషానికి అందని దూరంలో ఉంటున్నారు. ఏ ఒక్కరికైనా కొన్ని క్షణాలైనా సంతోషాన్ని పంచితే అప్పుడు జీవితాన్ని స్వచ్ఛంగా మారుతున్నట్లు" అన్నాను.

"సరే వస్తాలే" అన్నారు ఇంకా అలాగే చూస్తూ.

ఏ హాస్పటల్‌లో అయితే ఆశ 'పుట్టిన రోజు'ను సార్ జరిపేవారో మా అమ్మాయి పుట్టిన రోజును అదే హాస్పటల్‌లో జరపడానికి నిశ్చయించాం హరితా నేను.

సంవత్సరంలో ఏ తేదీన ఆ హాస్పటల్‌లో ఉండే పేద రోగుల కళ్ళు కాంతులతో నిండేవో 'మా కోసం' కూడా మనుషులున్నారనిపించే సంతృప్తి కనబడేదో తిరిగి అదే తేదీన మా చిట్టితల్లి పుట్టిన రోజు అదే హాస్పటల్‌లో యాదృచ్ఛికమో! సహజమో! అర్థం కానట్లు.

నేనంతగా మారిపోయి ప్రవర్తిస్తానని ఊహించి ఉండలేదేమో ఇంకా నమ్మలేని తనం సార్ చూపులో.

కాసేపటికి ఆ కళ్ళల్లో ఆశ్చర్యం బదులు అభిమానం కనబడేసరికి నేను పరవశంతో నిండిపోయా.

నన్ను, హరితను ప్రేమగా చూస్తూ నా దగ్గరగా వచ్చి గట్టిగా వాటేసుకున్నారు సార్. "ఈ రోజు నుండి మీతోనే ఉండాలనిపిస్తోంది. ఇన్నాళ్ళూ నా లాంటి పిచ్చోళ్ళుండరని వేరుగా ఉంటున్నా. కానీ ఇప్పుడు మీరు నాలాగేనని అర్థమైంది. మీతో ఉండనామరి!" అంటూ నా ముఖాన్ని చేతుల్లోకి తీసుకున్నారు ఆప్యాయంగా.

ఈ దృశ్యం ఆ మాటలు హరిత కళ్ళు తళుక్కున మెరిసేలా చేశాయి. ఈ ఆలోచన తనదై ఎవర్ని తన కుటుంబ సభ్యునిగా భావించుకుందో వాళ్ళిప్పుడు తనవాళ్ళైనందుకు ఆ కళ్ళు ఇంకా నావైపు చూస్తూనే ఉన్నాయి నవ్వుతూ.

అవును. వసంతమొచ్చినా గ్రీష్మమొచ్చినా చెట్టెప్పుడూ ఒకేలా ఉంటుంది. కానీ ఆకులే వస్తూ పోతుంటాయి అనుకున్నాన్నేను. ❋

## మళ్ళీ తెరపైకి కాజోల్!



షారూక్‌ఖాన్ వెండితెర జోడి కాజోల్ నిజజీవితంలో జోడీని వెతుక్కుంటూ బాలీ వుడ్‌కి దూరమై, మళ్ళీ ఇప్పుడు నటించ బోతోంది. కరణ్‌జోహార్ దర్శకత్వంలో 'బాబుల్' సినిమా కథ స్క్రిప్ట్ చదవగానే కాజోల్‌కి తెగ నచ్చిందట. దాంతో ఈ సిని మాలో హీరోయిన్‌గా నేనే చేస్తానని చెప్ప డంతో కరణ్‌జోహార్‌కీ హీరోయిన్ని వెతికే పని తగ్గింది. అయితే ఈ సినిమాలో ఇంకా ఆమెకి జోడీని ఎంపిక చేయలేదు.

## ఉత్తరాలు

### ఎదురు చూస్తున్నాం

మీ ప్రియదత్త ఉత్తరాల అడ్రసు విపులంగా తెలియపర్చగలరు. రామలక్ష్మిగారి, తరాలు బావుంది. హోతా పద్మినీగారి నవల రాబోతోందని విని చాలా సంతోషంగా వుంది. పుస్తకం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ ఉన్నాము. - ఎం.రత్నభాస్కరం, కాకినాడ

### శోచనీయం

30.6.04 సంచికలో డా॥నల్లూరి రాఘవరావుగారు వివిధరకాలైన వ్యాయామాల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. కానీ యదార్థం ఏమిటంటే ఈనాటి యువతరం ఉదయం వ్యాయామం చేసే బదులు టీవీ ముందు కూర్చుని టిఫిన్ చేస్తూ బరువు పెరగడంతో బి.పి. డయాబిటిస్ లాంటి రోగాల బారిన పడుతున్నారు. ఇది చాలా శోచనీయం. హకీంజానిగారి "యువ శాస్త్రవేత్త లక్ష్మీ సౌజన్య' శీర్షిక విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా ఉంది.

- డాక్టర్ కంచినాథం హరిప్రసాద్, రాణిపేట

### చాలా బాగుంది

"ప్రకృతి రక్షణ మనిషికి రక్షణ" అనే మాట చాలా బాగుంది. "చాళక్యుల కళా సంస్కృతి" వ్యాసం బాగుంది. పత్రికకు రాసే కాగితాన్ని ఎంతో మెరుగుపరచవలసి వుంది. "వీరప్పన్ సినిమా' కూడా రాబోతుందనడంలో ఆశ్చర్యం లేదు.

- వాస్తు రామచంద్ర, నెల్లూరు